# ప్రతిపక్షాల మాటలు వింటే...హరిగోసే

## సంక్షేమం కొనసాగుతూనే ఉండాలి • ఎన్నికల ప్రచారంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్/అమీర్‌పేట్ నవంబర్ 23: మళ్లీ అధికారం లోకి వస్తాం..అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగిస్తాం అని సనత్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. గురువారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కాచ్‌బౌలి, గైదిన్‌బాగ్, నల్లగుట్ట, టుబాకోబజార్, కటిక బస్తీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా తన ప్రచారాన్ని కొనసాగించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. సొంత ఇల్లు లేనివారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటి వరకు 70 వేల మందికి ఇండ్లను పంపిణీ చేశామన్నారు. మరో 30 వేలు నిర్మాణం జరుగుతున్న విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ తలసాని సాయికిరణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మోండా డివిజన్‌లో..

మారేడ్‌పల్లి: సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప మోండా డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని నాలాబజార్, ఓల్డ్ జైల్ ఖానా, పాట్ మార్కెట్, సజ్జన్‌లాల్‌స్ట్రీట్, మారుతీవీధి, మోండా మార్కెట్ తదితర ప్రాంతాల్లో అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అనురాధ, శరణ్య, పద్మా, శివ లక్ష్మి, రాజేశ్వరి, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఓటు వేసి ఆశీర్వదించండి: బాలయ్యనగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న తలసాని



మంత్రికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న స్థానికులు

### సంక్షేమం కొనసాగుతూనే ఉండాలి

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కడా ఆటంకాలు ఏర్పడకుండదంటే సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిందేనని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం సనత్‌నగర్ డివిజన్‌లోని రవీంద్రనగర్, ఉదయ్‌నగర్, సామలకుంట, బాలయ్యనగర్, సంజయ్‌గాంధీనగర్, అయ్యంగార్ బేకరీ చౌరస్తా పరిసరాల్లో తలసాని కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు.



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న ముస్లింలు



మంత్రి తలసానికి మద్దతుగా : బన్సీలాల్‌పేట్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కృష్ణ ముదిరాజ్, జ్ఞాని, దయానంద్, రాజశేఖర్‌లు (బన్సీలాల్‌పేట్)

### ప్రచారంలో..అల్పాహారం



ప్రచారంలో భాగంగా టిఫిన్ చేస్తున్న మంత్రి తలసాని



న్యూబోయిగూడలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో కారు గుర్తుకే ఓటేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, ఎన్.మల్లేశ్, హరి, మధు, శేఖర్‌లు పాల్గొన్నారు. -బన్సీలాల్‌పేట్



తలసానికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సామలకుంట బస్తీలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న తలసాని

మోండా డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప





మాధవరానికి మద్దతుగా: కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం స్థానిక కార్పొరేటర్ మహేశ్వరితో కలిసి మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి గురువారం బేగంపేట్ డివిజన్‌లో ఇంటింటా పాదయాత్ర చేస్తూ ప్రచారం చేశారు. మాధవరం కృష్ణారావును గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు అనితా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.-బేగంపేట్



రక్తదానం: ఎన్సీసీతెలంగాణ క్యాంపు ఆధ్వర్యంలో గురువారం బేగంపేట్‌లోని ఓ హోటల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సీఏటీసీ 11 క్యాంపు కమాండెంట్ కల్నల్ పీయూష్ శ్రీ వాస్తవ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. 75 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ రక్తదానం చేశారు. ఎన్‌సీసీ 75వ వార్షికోత్సవం సందర్భంగా శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆర్గనైజర్లు తెలిపారు.- బేగంపేట

### ఈ-వ్యర్థాల నిర్మూలనపై అవగాహన

అమీర్‌పేట్, నవంబర్ 23: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ విద్యా విభాగం ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్ మహబూబ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలించే విధానాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ జరిగింది. పర్యావరణ విద్యా విభాగం పీవో బి.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈ-వ్యర్థాల నిర్మూలన శాస్త్రీయ పద్ధతుల్లోనే చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా రీసైక్లింగ్ మౌలిక సదుపాయాలను సమకూరపరచడం, వినియోగదారుల్లో ఈ విషయమై అవగాహన పెంచడం కోసం ప్రభుత్వం, పరిశ్రమలు, పౌర సమాజంతో కలిసి పని చేయడంతోనే సత్ఫలితాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరితో పాటు డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



### ఇంటి వద్దే.. ఓటేశారు

నడవలేని 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు తమ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. పోల్ టీంల ద్వారా బుధవారం వారి ఇంటి వద్దకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయించారు. కంటోన్మెంట్ పరిధిలోని 177 మంది పోలీసులు, ఉపాధ్యాయులను గుర్తించగా, ఇందులో ప్రధానంగా 80 ఏళ్లు పైబడిన వృద్ధులు 14 మంది, దివ్యాంగులు 9 మందిని గుర్తించగా 23 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఇళ్ల వద్ద ఓటు వేశారు. మరోవైపు 25,26 తేదీల్లో విధుల్లో ఉన్న పోలీసులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా కంటోన్మెంట్ బోర్డు వద్ద ఓటు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు.

– కంటోన్మెంట్, నవంబర్ 23